www.pengundailynews.com

# పెన్ గన్

తెలుగు దిన పత్రిక

Sunshine fruit Basket
where you meet a healthier you
ORGANIC HEALTHY FRUITS
Sangareddy, Sadasivapet, Mominpet, Viakarabad
OWN YOUR HEALTHY FRUIT BOX
PREMIUM MONTHLY PACK
Total 9 Items
4 Fruit Items
1 Veg Item
1 Sprout Item
3 Dry fruits
BASIC MONTHLY PACK
Total 7 Items
5 Fruit Items
1 Veg Items
1 sprout Item
Ragi Jave
Boiled Egg
NEAR BY 5KM
FREE DELIVERY
FRESH FRUITS BOX DAILY
FREE DELIVERY TO HOME,
SCHOOL, COLLEGE, OFFICES
More Details: 6300705523, 9676713658
A. SURESH
DIRECTOR & FOUNDER

Published from : Hyderabad | హైదరాబాద్ | సంపుటి :10 | సంచిక :168 | శనివారం 25 జనవరి 2025 | పేజీలు :04 | వెల : 2.00

## భారత ఎన్నికల సంఘం
మరియు
## ప్రధాన ఎన్నికల అధికారి, తెలంగాణ

ఓటు

V.O.T.E

# 15వ జాతీయ ఓటర్ల దినోత్సవం

25 జనవరి, 2025

ఓటర్లకు హృదయపూర్వక శుభాకాంక్షలు

ఓటును మించినది ఏమీ లేదు
నేను ఖచ్చితంగా ఓటు వేస్తాను
NVD2025

ముఖ్య అతిథి

## శ్రీ జిష్ణు దేవ్ వర్మ

గౌ॥ గవర్నర్, తెలంగాణ

గౌరవ అతిథి

## శ్రీమతి ఐ. రాణి కుముదిని ఐ.ఎ.ఎస్, (Retd.)

రాష్ట్ర ఎన్నికల కమీషనర్, తెలంగాణ

రవీంద్ర భారతి, హైదరాబాద్
ఉ॥ 11:00 గం॥ల నుండి

ప్రపంచంలోని అతిపెద్ద ప్రజాస్వామ్యంలో ఓటరు ప్రతిజ్ఞతో భాగస్వాములవ్వండి

QR కోడ్ స్కాన్ చేసి ఓటరు ప్రతిజ్ఞ చేయండి

ఈ QR కోడ్ స్కాన్ చేయడం ద్వారా మరియు #VoteForSureని మీ సోషల్ మీడియా హ్యాండిల్స్ లో షేర్‌చేయడం ద్వారా భాగస్వాములవ్వండి.

## వేడుకలు
దేశ వ్యాప్తంగా
12 లక్షల పోలింగ్ కేంద్రాలలో

## ఓటును మించినది ఏమీ లేదు
## నేను ఖచ్చితంగా ఓటు వేస్తాను

Follow us on: CEOTelangana CEO_Telangana CEOTelangana ChiefElectoralOfficerTelangana

For Details: Voters.eci.gov.in / or Call 1950 or Download Voter Helpline App

# హనుమకొండ జిల్లాలో క్రీడాభివృద్ధికి చర్యలు

**- జిల్లా కలెక్టర్ ప్రావీణ్య**



ఉమ్మడి వరంగల్ జిల్లా,జనవరి 25 ( పెన్ గన్ న్యూస్ ) : హనుమకొండ జిల్లాలో క్రీడాభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ ప్రావీణ్య తెలిపారు. శుక్రవారం హనుమకొండ కలెక్టరేట్లో క్రీడల అభివృద్ధిపై సమీక్ష సమావేశం నిర్వహించారు. హనుమకొండ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, కుడా చైర్మన్ వెంకట్రామిరెడ్డి, వరంగల్ మున్సిపల్ మేయర్ గుండు సుధారాణి, హనుమకొండ డివైఎస్ఓ గుగులోత్ అశోక్ కుమార్, వివిధ క్రీడా సంఘాల నాయకులతో క్రీడాబివృద్ధిపై కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జేఎన్ఎస్ లోని బ్యాడ్మింటన్ ఇండోర్ స్టేడియం, జిమ్నాస్టిక్ హాల్, స్విమ్మింగ్ పూల్ రిపేరింగ్ పనులు, మౌలికవస్తులపై చర్చించారు. అలాగే కొత్తగా నిర్మిస్తున్న రెజ్లింగ్ హాల్, కబడ్డీ హాల్ పనులపై సమీక్షించారు. అంతర్జాతీయ ప్రమాణాలతో జేఎన్ఎస్ లో మౌలిక వసతులు ఏర్పాటు చేయాలని చర్చించారు. అలాగే మున్సిపల్, కుడా ఆధ్వర్యంలో జరుగుతున్న పనులపై సమీక్షించారు. క్రీడా అవసరాలు కావాల్సిన ఫండ్స్ తీసుకురావడానికి కావలసిన ఏర్పాట్లపై చర్చించారు. ఈ కార్యక్రమంలో అథ్లెటిక్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు వరదరాజేశ్వరరావు, సారంగపాణి, బ్యాడ్మింటన్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి డాక్టర్ రమేష్ రెడ్డి, కుడా అధికారులు, ఇంజనీర్లు, తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ బాలికా దినోత్సవం సందర్భంగా బాలికా సాధికారతపై సదస్సు



ఉమ్మడి వరంగల్ జిల్లా,జనవరి 25 ( పెన్ గన్ న్యూస్ ) : ధర్మసాగర్ జాతీయ బాలికా దినోత్సవం సందర్భంగా జన విజ్ఞాన వేదిక, ధర్మసాగర్ మండల కమిటీ ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో బాలికా సాధికారతపై సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు ధర్మప్రకాశ్ అధ్యక్షత వహించారు. సదస్సులో జీవశాస్త్ర ఉపాధ్యాయురాలు కవిత మాట్లాడుతూ, బాలికల హక్కులు, ఆరోగ్యం, విద్య, సామాజిక ఎదుగుదల వంటి అంశాలపై అవగాహన కల్పించడం నేటి ప్రధాన ఉద్దేశ్యమని పేర్కొన్నారు. మహిళల సాధికారతకు బాలికల సాధికారత ప్రథమ మెట్టుగా ఉండాలని, అందుకు విద్యే ఏకైక మార్గమని ఆమె అభిప్రాయపడ్డారు. ఇండియాలో పురుషుల అక్షరాస్యత 83% ఉంటే, మహిళల అక్షరాస్యత 70% మాత్రమే ఉందని కవిత తెలిపారు. ఈ తేడాను తగ్గించేందుకు బాలికల విద్యను ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. సదస్సు అనంతరం "ఆడపిల్ల దేశానికి గర్వకారణం" అనే నినాదంతో విద్యార్థులు, ఉపాధ్యాయులు బ్యాడ్జీలు ధరించి ర్యాలీ నిర్వహించారు. ఉపాధ్యాయులు సురేష్, కిరణ్మయి, రామకృష్ణ, సుధీర్ రెడ్డి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమాన్ని ఉపాధ్యాయురాలు ప్రసన్న సమన్వయం చేశారు.

## పథకాల అమలు నిరంతర ప్రక్రియ




సిర్గాపూర్,జనవరి 25 ( పెన్ గన్ న్యూస్ ) : సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండలం కడపల్ గ్రామంలో శుక్రవారం నాడు పంచాయతీ కార్యాలయంలో తెలంగాణ ప్రజా ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజా పాలనలో భాగంగా రేషన్ కార్డు, ఇందిరమ్మ ఇండ్లు,రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, వివిధ పథకాల గురించి గ్రామ సభ నిర్వహించడం జరింగింది, ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ మాల్సుర్ నాయక్, మండల అగ్రికల్చర్ ఏఈఓ హరికృష్ణ, పంచాయతి సెక్రటరీ అరుణ్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఆందోల్ మాజీ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ సంచలన వ్యాఖ్యాలు

**- రుణమాఫీ విషయంలో నిజాలు ఒప్పుకున్న దామోదర అబద్ధాల ప్రభుత్వానికి రాజీనామా చేయాలని డిమాండ్**

**- అర్హులైన వారికి కాకుండా కాంగ్రెస్ నాయకులకే పథకాలు ఇస్తే అధికారులను సైతం వదలం**



అందోల్,జనవరి 25 ( పెన్ గన్ న్యూస్ ) : రుణమాఫీ విషయంలో ప్రజల ఒత్తిడికి తలొగ్గే ఆరోగ్య శాఖ మంత్రి దామోద రాజనరసింహ వాస్తవాలు అంగీకరించారని మాజీ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ అన్నారు. రుణమాఫీ అందరికి జరగలేదని కొన్ని నెలలుగా మా పార్టీ నాయకులు కేటీఆర్, హరీష్ రావు తో పాటు మేమేందరం కూడా చెబుతున్నా వస్తున్నాం. ప్రజలు సైతం గగ్గోలు పెడుతున్నారు. కానీ ప్రతిపక్షాలు తప్పుడు ప్రచారం చేస్తున్నాయంటూ మాపై ప్రతిదాడికి పూనుకుని అందరిని దబాయిస్తూ ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి తో పాటు అందరూ మంత్రులు అబద్దలతో ప్రజలను నమ్మించారని అన్నారు. అయితే గత సంవత్సర కాలంగా అందరం చెబుతున్నట్టే మంత్రి వాస్తవాన్ని ఇప్పటికైనా అంగీకరించారు కాబట్టి అబద్దాలతో ఈ ప్రభుత్వాన్ని నడుపుతున్న వారికి బుద్ధి చెప్పాలంటే మంత్రి దామోదర్ రాజనర్సింహ రాజీనామా చేసి ప్రజల్లోకి రావాలని ఆయన డిమాండ్ చేశారు. నియోజకవర్గ సీనియర్ నాయకులతో కలిసి ఆందోల్ లో ఆయన ప్రెస్ మీట్ లో మాట్లాడుతూ.... ఆరు గ్యారంటీలు అమలు అవుతాయేమోనని రుణమాఫీ ఎన్నికల అనంతరం అయినా పూర్తి అవుతుందేమో అని నమ్మి మీ పార్లమెంట్ సభ్యుడికి కూడా ప్రజలు ఓటేశారు. అయినా కూడా మీ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను వంచించింది. మీ మాట విని మీ పార్టీ కార్యకర్తలు ఇంటింటికి తిరిగి ఓటర్ల కాల్లుకడుపులు మొక్కి మీకు ఓట్లెయించారు. వారి మాటలు నమ్మి మీకు ఓట్లు గుద్దిన్రు కానీ ఒక్క స్కీం కూడా ఆచరణలోకి రాకపోవడంతో మీ కార్యకర్తల పరిస్తితి కూడా అడకత్తెరలో పోకచెక్కలా మారింది. అందుకే మీరు వాస్తవాలు మాట్లాడుతున్నారు కనుక ప్రజలకు ఇచ్చిన హామీలు సరిగా అమలుకావాలంటే మీ లాంటి పెద్దలు ప్రజలతరపున మాట్లాడటానికి ఈ అబద్ధాల ప్రభుత్వం లోంచి బయటకు రావాలని ఆయన కోరారు. గత కొన్ని రోజులుగా ఆందోల్ నియోజకవర్గంలో జరుగుతున్న గ్రామసభలు అన్నీ కూడా ప్రజలతో సంబంధం లేకుండా కాంగ్రెస్ పార్టీ సభలుగానే జరుగుతున్నాయని ఆయన విమర్శించారు. లబ్ధిదారుల లిస్టు అంటూ తెల్ల కాగితం తీసుకొచ్చి వినిపించి గ్రామ సభలో ఫైనల్ చేస్తున్నామంటూ చాలా గ్రామాల్లో నిజమైన లబ్ధిదారులకు అన్యాయం చేస్తున్నారని ఆయన విమర్శించారు. ఎవరైతే ఇప్పటివరకు లబ్ధి పొందలేక అర్హులై ఉన్నారో వారికి మాత్రమే పథకాలు అందే విధంగా అధికారులు ప్రయత్నం చేయకపోతే తీవ్ర ప్రతిఘటన ఎదురవుతుందని ఆయన హెచ్చరించారు. ప్రజల ఆకాంక్ష లు ఆవేదనను అర్థం చేసుకోకుండా పేద ప్రజలకు ద్రోహం చేయడంలో భాగస్వాములైతే అధికారులను కూడా ఎక్కడికక్కడ నిలదీస్తామని హెచ్చరించారు. అట్లాగే గ్రామసభల్లో ఎక్కడ కూడా ప్రోటోకాల్ పాటించకుండా కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులను గ్రామాల్లో, మండల కేంద్రాల్లో మండల పార్టీ అధ్యక్షులను సభకు అధ్యక్షులుగా కూర్చోబెట్టి ఈ ప్రభుత్వం అంటే కాంగ్రెస్ పార్టీ అన్నట్టుగానే నడిపిస్తున్నట్టు కనిపిస్తుందని ఆయన విమర్శించారు. నిజాయితీగా నిష్పక్షపాతంగా పాలన అందిస్తామని రాజ్యాంగాన్ని చేతబట్టి తిరిగిన కాంగ్రెస్ నాయకులు ఇప్పుడు ఎటువంటి హోదా లేకపోయినా కూడా కాంగ్రెస్ పార్టీ నాయకులకే పెద్ద పీట వేసి కూర్చోబెట్టి వారితోనే లబ్ధిదారుల లిస్టు ఎలా తయారు చేస్తారని ఆయన ప్రశ్నించారు. లబ్ధిదారుల లిస్ట్ ప్రతి గ్రామ పంచాయితీ లో అతికించి ప్రజల అభిప్రాయాలు తెలుసుకొని నిజాయితీగా లబ్ధిదారుల ఎంపిక జరగాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమావేశం లో డి సి సి బి మాజీ చైర్మన్ జైపాల్ రెడ్డి, మాజీ ఎం పి పి రామాగౌడ్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ నాగభూషణం ఆందోల్, మునిపల్లి మండల పార్టీ అధ్యక్షులు లక్షికాంత్ రెడ్డి, విజయ్ కుమార్, చాపల వెంకన్న, మండల యుత్ అధ్యక్షుడు అనిల్ రెడ్డి, సీనియర్ నాయకులు మాణిక్ రెడ్డి, వీరేశం షెట్, మొగులయ్య, సత్యం, మహేష్, అశోక్, శంకర్ నాగరాజు, డకూరు సత్యం తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారులను పరామర్శిస్తున్న కలెక్టర్ వల్లూరు క్రాంతి

**- బాధ్యుల పైన కఠిన చర్యలు తప్పవు ఎమ్మెల్యే సంజీవరెడ్డి**



నారాయణఖేడ్,జనవరి 25 ( పెన్ గన్ న్యూస్ ) : మండల పరిధిలోని వెంకటాపూర్ గ్రామంలో అంగన్వాడీ కేంద్రంలో శుక్రవారం ఉదయం స్లాబు పెచ్చులు ఊడిపడి విద్యార్థుల పైన పడి తీవ్ర గాయాలు అయ్యాయి. అనంతరం విద్యార్థులను ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ తరలించి వైద్యులు వైద్యాన్ని అందించారు. విషయం తెలుసుకుని హాస్పిటల్ సందర్శించి చిన్నారులను పరామర్శించిన జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి, అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ చిన్నారులకు పెద్ద స్థాయిలో గాయం కాలేదని ప్రాణాపాయం తప్పిందని తెలిపారు, వైద్యులు కూడా మెరుగైన చికిత్స అందిస్తున్నారు అని అన్నారు.ఎవరు కూడా ఆందోళన చెందవలసిన అవసరం లేదని తెలిపారు. చిన్నారుల తల్లిదండ్రులతో మాట్లాడి మెరుగైన వైద్యం అందిస్తున్నామని ఆందోళన చెందవద్దని ధైర్యాన్ని ఇచ్చారు. ఇటువంటి ఘటన జరగడం దురదృష్టకరమని విచారం వ్యక్తం చేశారు. జరిగిన సంఘటనపై విచారణ జరిపి బాధ్యుల పైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనంతరం నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి చిన్నారులను పరామర్శించి, మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లను సూచించారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం నిర్లక్ష్యం వల్లనే ఈ సంఘటన జరిగిందని, ప్రభుత్వంతో మాట్లాడి ఆ బిల్డింగ్ ని మరమ్మతులు చేస్తానని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక ప్రతి పాఠశాలను మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో అశోక చక్రవర్తి, మున్సిపల్ కమిషనర్ జగ్జీవన్, మున్సిపల్ చైర్మన్ ఆనంద్ స్వరూప్ షేట్కర్, మండల కాంగ్రెస్ నాయకులు తాహెర్ అలీ, పండరి రెడ్డి, ముంతాజ్, తదితరులు పాల్గొన్నారు.



# అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలు

**- తాసిల్దార్ గ్రేసీ బాయ్..**

**- రసభాసగా మారిన పేట గ్రామసభ**

పెద్ద శంకరంపేట్,జనవరి 25 ( పెన్ గన్ న్యూస్ ) : అర్హులైన వారందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందజేయడం జరుగుతుందని పెద్ద శంకరంపేట మండల తాసిల్దార్ గ్రేసీ బాయ్ అన్నారు.. మండల కేంద్రమైన పెద్ద శంకరంపేట లోని గ్రామపంచాయతీ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన గ్రామసభ రసాభాసగా మారింది.. అర్హులైన వారికి రేషన్ కార్డులు ఇందిరమ గృహాలు రాకపోవడంతో పలువురు తమకు ఎందుకు నూతన రేషన్ కార్డులు మంజూరు కాలేవని అధికారులను నిలదీశారు.. పేట తాసిల్దార్ అర్హులైన వారందరికీ ప్రభుత్వ పథకాలు అందజేయడం జరుగుతుందని.. అర్హులైన వారందరూ ప్రభుత్వ పథకాల కోసం దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు.. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ రమేష్ పేట పంచాయతీ కార్యదర్శి వెంకటరాములు.. పేట మాజీ ఎంపీపీ జంగం శ్రీనివాస్ .. మాజీ సర్పంచ్ అలుగుల సత్యనారాయణ. జిల్లా మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు భవాని. నాయకులు ఆర్ఎన్ సంతోష్ కుమార్.. సుభాష్ గౌడ్.గంగారెడ్డి.. బాను..విఠల్ రెడ్డి. . నరసింహ చారి హరికిషన్ అధిక సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు..



## కార్మిక భవన్ లో జనవరి 31న కార్మిక సమస్యలపై భారీ మహాసభ



ఉమ్మడి వరంగల్ జిల్లా,జనవరి 25 ( పెన్ గన్ న్యూస్ ) : హైదరాబాద్ కార్మిక భవన్‌లో జనవరి 31న కార్మిక సమస్యలపై భారీ మహాసభ జరుగనుంది. ఈ సభకు కార్మికులు పెద్ద సంఖ్యలో హాజరై తమ సమస్యలను వినిపించాలని బిఎన్‌ఆర్‌కేఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గిన్నారపు మహేందర్ పిలుపునిచ్చారు. అసంఘటిత కార్మికులు తమ కష్టంతో అద్భుతమైన భవనాలు నిర్మిస్తున్నా, వారి సంక్షేమానికి సంబంధించిన నిధులు పూర్తిస్థాయిలో ఉపయోగించబడటం లేదని మహేందర్ తెలిపారు. నిర్మాణ కార్మికుల కోసం 1% సెస్సు ద్వారా వచ్చిన వేల కోట్ల నిధులు కార్మికుల సంక్షేమానికి ఉపయోగపడాల్సిన చోట, ఇతర శాఖలకు మళ్లించడం వల్ల నిజమైన కార్మికులు తీవ్రంగా నష్టపోతున్నారని పేర్కొన్నారు. కార్మికుల సంక్షేమ పథకాలపై విమర్శలు నిర్మాణ కార్మికులకు లేబర్ కార్డులు లేకపోవడం, దళారుల చేతిలో పథకాలు నడపడం వల్ల అసలైన లబ్ధిదారులు పక్కన పడుతున్నారని మహేందర్ అన్నారు. కరోనా సమయంలో కార్మికులు ఎదుర్కొన్న ఇబ్బందులను జాతీయ స్థాయి మీడియా ప్రస్తావించినప్పటికీ, ఆ సమయంలోనూ కార్మికులకు తగిన మద్దతు అందలేదని చెప్పారు. కార్మిక సంక్షేమ నిధుల దుర్వినియోగం కార్మిక సంక్షేమ బోర్డు నిధులను అధికారుల అజాగ్రత్తతో దారి మళ్లించడం, అసలు కార్మికులకు లాభపడకపోవడం, ఎల్‌ఐసికి సంక్షేమం అప్పగించడం వంటి చర్యలను తీవ్రంగా వ్యతిరేకించారు. అసంఘటిత కార్మికులు తమ కుటుంబాల కోసం చేసే కష్టం ప్రభుత్వాలకు పట్టడం లేదని మహేందర్ పేర్కొన్నారు. జనవరి 31న జరిగే ఈ సభలో కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని తమ సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లాలని మహేందర్ పిలుపునిచ్చారు."నిజమైన కార్మికుల సంక్షేమమే మా లక్ష్యం. కార్మికుల కుటుంబాల్లో వెలుగులు నింపేందుకు ఈ మహాసభ ఒక చారిత్రాత్మక వేదిక అవుతుంది" అని మహేందర్ అన్నారు.

## రిలయన్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అంగన్వాడీ కేంద్రంలో ఈసీసీఈ డే వేడుక



చేర్యాల,జనవరి 25 ( పెన్ గన్ న్యూస్ ) : సిద్దిపేట జిల్లా చేర్యాల మండలంలోని 11వ అంగన్వాడీ కేంద్రంలో చేర్యాల సూపర్వైజర్ నాగమణి,రిలయన్స్ ఫౌండేషన్ క్రై ఆర్గనైజేషన్ సిఆర్ పి స్వప్న,అంగన్వాడి టీచర్ తాటిపాముల కృష్ణవేణి అలాగే రిలయన్స్ ఫౌండేషన్ క్రై ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో జనవరి నెల ఈసీసీఈ డే (ఎర్లీ చైల్డ్ కేర్ అండ్ ఎడ్యుకేషన్)వేడుకను ఘనంగా జరుపుకున్నారు.ఇందులో భాగంగా ప్రీ స్కూల్ పిల్లలతల్లులకు పాటలు,ఆటలు,పేపర్స్ మీద పిల్లలు బొమ్మలు వేయడం వంటి కార్యక్రమాన్ని జరుపగా పిల్లలు వారి తల్లుల ముందు ఉత్సాహాన్ని చూపారు.అలాగే పిల్లలకు మ్యూజికల్ చైర్ రన్నింగ్ పోటీలు,ఆకుల మీద మునివేళ్లతో నడవడం,తల్లులకు మ్యూజికల్ చైర్,అంతాక్షరి,కబడ్డీ ఆటల పోటీలు నిర్వహించారు.గెలుపొందిన పిల్లలకు,తల్లులకు మొదటి బహుమతి అలాగే రెండో బహుమతులను అందించారు.క్రీడల్లో పాల్గొన్నవారికి,అక్కడికి వచ్చిన వారందరికీ స్నాక్స్,పెన్నులను ఇచ్చారు.అనంతరం సూపర్వైజర్ నాగమణి మాట్లాడుతూ...ఈసీసీఈ డే లో నెల కార్యక్రమాలన్నీ వారు నేర్చుకున్న తర్వాత తల్లుల ముందు చేయడం వలన తల్లులు మా పిల్లలు ఎంత నేర్చుకున్నారు అనేది వారికి తెలుస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆశా కవిత,చిన్నారులు, చిన్నారుల తల్లులు,హెల్పర్ రాజమణి తదితరులు పాల్గొన్నారు.


పెన్ గన్
తెలుగు దిన పత్రిక
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనాల
(అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
ఫోన్ నెంబర్ : 9441284927


## పోలీస్ స్టేషన్ ప్రారంభం చేసిన ఎస్పీ.రూపేష్,ఎంపీ సురేష్ కుమార్ షెట్కార్,ఎమ్మెల్యే డాక్టర్ సంజీవ్ రెడ్డి



నాగలిగిద్ద,జనవరి 25 ( పెన్ గన్ న్యూస్ ) : నాగల్ గిద్ద మండల పరిధిలోని మోర్గి చౌరస్థకు నూతన పోలీస్ స్టేషన్ ను ఎస్పీ రూపేష్,ఎంపీ సురేష్ కుమార్ షెట్కార్, ఎమ్మెల్యే డాక్టర్ సంజీవ్ రెడ్డి కలిసి ఘనంగా ప్రారంభము చేయడం జరిగింది. ఈ పోలీస్ అవుట్ పోస్ట్ ప్రారంభ వేడుకల్లో ఎస్పీ రూపేష్ ప్రసంగిస్తూ ఇన్ని రోజులు అరకొర వసతులతో అద్దెబావనంలో ఉన్నారు నేడు కర్ణాటక సరిహద్దులోగల మోర్గీ చౌరస్తకు నూతన పోలీస్ స్టేషన్ ప్రారంభం చేసినమన్నారు. నాగల్ గిద్ధ పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ సాయిలు అందరిని శాలువాతో ఘనంగా సన్మానం చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నేతలు మాణిక్ రావు పటేల్,గుండేరావు పటేల్, సచిన్ పటేల్, మాజీ ఎంపీటీసీ పండరి నాథ్,అబ్దుల్ రహీమ్, వై.పండరి, బి ఆర్ ఎస్ పార్టీ నాగల్ గిద్ధ మండల అధ్యక్షుడు పండరి,మండల్ కో ఆప్షన్ మెంబర్ మహ్మద్ రఫీ,చుట్టూ పక్కల ఉన్న గ్రామాల మాజీ ఎంపీటీసీ మాజీ సర్పంచ్ లు,ప్రజలు పాల్గొన్నారు.



## కందులు కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన సురేష్ కుమార్ సెట్కార్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి

కంగ్టి,జనవరి 25 ( పెన్ గన్ న్యూస్ ) : కంగ్టీ మండల కేంద్రము గ్రామం లో నా ఫెడ్ వారిచే మార్కెఫెడ్ ఆధ్వర్యం లో శుక్రవారం కందులు కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ కుమార్ శేట్కర్ నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులు పండించిన చివరి గింజ వరకు కొనుగోలు చేస్తాం అని ఎమ్మెల్యే అన్నారు రైతులకు మా ప్రభుత్వం అన్ని రకాలుగా అండగా ఉంటాం అని ఎమ్మెల్యే అన్నారు.ఈ కార్యక్రమంలో వారితో పాటు ప్రభుత్వ ఉన్నతాధికారులు కంగ్టీ మండల గ్రామ రైతులు గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## చిన్నారులను పరామర్శించిన జిఎంఆర్ ఫౌండేషన్ ఛైర్మెన్

నారాయణఖేడ్,జనవరి 25 ( పెన్ గన్ న్యూస్ ) : మండలంలోని వెంకటాపూర్ గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో శుక్రవారం గది పెచ్చులూడి ఐదుగురు విద్యార్థులకు గాయాలపాలై నారాయణఖేడ్ ఏరియా ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వనిత,అభిలాష్,అంకిత,హారిక లను కలిసి పరామర్శించి వారికి పండ్లను అందించిన జిఎంఆర్ ఫౌండేషన్ ఛైర్మెన్ గుఱ్ఱపు మచ్చేందర్ అనంతరం ఆయన మాట్లాడుతూ చిన్నారులపై పెచ్చులు పడటం నిర్వహకుల నిర్లక్ష్యమని కేంద్రంలో 27 మంది విద్యార్థులు ఉండగా శుక్రవారం ఉదయం 5గురు కేంద్రానికి వచ్చారు.కాగా ఒకసారిగా గది పెచ్చులు ఊడిపడడంతో విద్యార్థులకు గాయాలయ్యాయి. గ్రామస్తులు వెంటనే చిన్నారులను నారాయణఖేడ్ ఏరియా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. సంఘటనకు గల కారణాలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. చిన్నారులకు మెరుగైన వైద్యం అందించాలని ఆసుపత్రి సిబ్బందికి సూచించారు.వారితో పాటుగా ఫౌండేషన్ ప్రతినిధులు ఉన్నారు.



## పండరీపూర్ దిండి పాదయాత్ర కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీ, ఎమ్మెల్యే



నారాయణఖేడ్,జనవరి 25 ( పెన్ గన్ న్యూస్ ) : నారాయణఖేడ్ మండల పరిధిలోని జి హుక్రన గ్రామం నుండి శ్రీ కరణ్ గజేంద్ర భారతి మహారాజ్ ఆధ్వర్యంలో పండరీపూర్ పాదయాత్రగా ప్రతి సంవత్సరం వెళ్తారు కావున ఈసారి కూడా ప్రతిసారి లాగే వెళ్తున్న సందర్భంగా శుక్రవారం పండరీపూర్ దిండి పాదయాత్ర కార్యక్రమంలో పాల్గొన్న జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ కుమార్ శేట్కర్ మరియు నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోల సంజీవరెడ్డి,ఈ కార్యక్రమంలో వారితో పాటు పండరిపూర్ పాదయాత్రకు వెళ్ళే భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## మహా కుంభమేళ కు వెళ్లిన శ్రీ శ్రీ 108 వీరేశ్వరా శివ చర్య మహాస్వామి,భక్తులు




ఝరాసంగం,జనవరి 25 ( పెన్ గన్ న్యూస్ ) : ఝరాసంగం శ్రీ కేతకి సంగమేశ్వర స్వామీ మందిరం నుండి త్రివేణి సంగమ్మం ప్రయాగరాజ్ మహాకుంభ కు వెళ్లిన శ్రీ శ్రీ శ్రీ 108 వీరేశ్వరా శివ చర్య మహాస్వామి ధనశ్రీ హిరేమట్, శ్రీ బస్వయ్య స్వామీ కేతాకీ సంగమేశ్వర టెంపుల్ ప్రధాన అర్చకులు,ఏ పి ఓ రాజకుమార్ స్వామీ భక్తులు ఝరాసంగం మరియు భక్త బృందం శుక్రవారం ఆలయం లో ప్రత్యేక పూజలు చేసిన అనంతరం బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా ఆలయంలో అర్చకులు సిబ్బంది సన్మానించి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

Printed,Published and owned by Thallamalla Yadagiri,Printed at Jyothi Printers,Flat No.5-8-339,Shams nagar,B.T.S Dist - Nalgonda,Pin-508001,
Telangana, Phone No: 9441284927,9701678784 Mail id : pengannews@gmail.com,RNI Regn No TELTEL /2015/61272